# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 114 గుంటూరు, ఆదివారం 04- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అంజన్నను దర్శించుకున్న ఏపీ డిప్యూటీ సీఎం



**జనవరి 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం ఉదయం హెలికాప్టర్ లో కొండగట్టు చేరుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఆలయానికి వచ్చిన జనసేనానికి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అంజన్నకు ప్రత్యేక పూజలు చేశారు.పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం కేటాయించిన రూ.35.19 కోట్ల నిధులతో కొండగట్టులో నిర్మించనున్న ధర్మశాల, దీక్ష విరమణ మండపం కోసం భూమి పూజ నిర్వహించనున్నారు. 96 గదులతో ధర్మశాలను నిర్మించనున్నట్లు సమాచారం.భూమి పూజలో పాల్గొన్న తర్వాత నాచుపల్లి శివారులోని రిసార్ట్‌లో జనసేన కార్యకర్తలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. అనంతరం మధ్యాహ్నం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

## ఏపీలోని రైతులందరికి కానుక

# సీఎం చంద్రబాబు ప్రకటన

**అమరావతి, జనవరి 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలో జనవరి 2 తేదీ నుంచి రైతులకు కొత్త పట్టదారు పాపు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈ నెల 9వ తేదీ వరకు వీటిని రాష్ట్రంలోని రైతులందరికీ అందించనుంది. ఆలోపు పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా వెళ్లాయి. ప్రభుత్వ రాజముద్రతో కూడిన ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులందరికీ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. జనవరి 2వ తేదీన రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వీటిని తీసుకోవాలంటే రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. సిబ్బంది నేరుగా ఇంటింటికి తిరిగి రైతులకు అందిస్తున్నారు

ప్రభుత్వ రాజముద్రతో..

ఈ కార్యక్రమంపై శుక్రవారం సచివాయలంలో సీఎం చంద్రబాబు సమీ సమావేశం నిర్వహించారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ఎలా జరుగుతుందనే దానిపై మంత్రులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అనేవి రైతులకు



ఇస్తున్న న్యూ ఇయర్ కానుక అని అన్నారు. ఎన్నికల సమయంలో కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని, ఆ హామీని ఇప్పుడు నెరవేర్చుకున్నట్లు తెలిపారు. రీ సర్వేలో తప్పులు సరిదిద్దిన తర్వాత కొత్త పాసు పుస్తకాలు అందించినట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సీఎం ఫొటోను ముద్రించి ఇచ్చిందని, తాము ప్రభుత్వ రాజముద్రతో మాత్రమే కొత్త వాటిని ఇచ్చినట్లు చెప్పారు.

22 లక్షలు పుస్తకాలు పంపిణీ

రీ సర్వే పూర్తైన గ్రామాల్లోని రైతులకు కూడా కొత్త పాసు పుస్తకాలు అందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 22 లక్షల పాసు పుస్తకాలను రీ సర్వే పూర్తైన గ్రామాల్లో రైతులకు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్త పాసు పుస్తకాలను చూసి రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## ఏపీలో భారీ అగ్నిప్రమాదం..

**అనకాపల్లి, జనవరి 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈఘటన అచ్యుతాపురం సెజ్‌లోని రాంబిల్లి మండలం ఫార్మా కంపెనీలో ఇవాళ (శనివారం) సంభవించింది. సదరు కంపెనీ ఆవరణలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి, పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మంటలు వేగంగా వ్యాపించడంతో, అక్కడి స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందగానే అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకు న్నారు. మంటలను అదుపులోకి తీసుకురావడా నికి ఫైర్ సేఫ్టీ సిబ్బంది క్రమంగా ప్రయత్నిస్తు న్నారు. మంటల ప్రభావం దృష్ట్యా స్థానికుల భద్రత పరంగా దూరంగా పంపించారు. ఈ ప్రమాదాన్ని నియంత్రణలోకి తీసుకురావడా నికి చర్యలు చేపట్టారు.మరోవైపు.. ఈ అగ్ని ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెంటనే స్పందించారు. మంటల పరిస్థితి, కంపెనీ సిబ్బంది, స్థానికుల భద్రత గురించి పర్యవేక్షణ కోసం అనకాపల్లి కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మంటలను తక్షణమే అదుపులోకి తీసుకురావ డానికి ప్రయత్నిస్తున్నా మని తెలిపారు. ఈ పరిస్థితిని సురక్షితంగా నియంత్రిస్తున్నామని అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదం నిర్వహణలో ఫైర్ సేఫ్టీ, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి వంగల పూడి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## మంత్రి కీలక ప్రకటన

**అమరావతి, జనవరి 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి క్యాపిటల్ సిటీలో నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై



2 లో

## నగదు రహిత వైద్య సేవల్లో పురోగతి

**అమరావతి, జనవరి 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూటమి ప్రభుత్వ పాలనలో నగదు రహిత వైద్య సేవల్లో భారీ పురోగతి సాధించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శనివారం నాడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వ్యయంలో 60 శాతం పెరుగుదల నమోదైందన్నారు. లబ్ధిదారుల సంఖ్య 21 శాతం పెరిగందన్నారు. నిర్దేశిత సమయంలో రోగుల వద్దకు 108 వాహనాలు చేరుకుంటున్నాయని మంత్రి తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం 95 శాతం



రోగులను గంటలో ఆస్పత్రులకు 108 అంబులెన్స్‌లు చేరుస్తున్నాయన్నారు. 104 వాహనాల ద్వారా త్వరలోనే ఇంటి వద్దనే 41 వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి.. ఏపీ క్యాపిటల్‌గా ఉండేది..



**శ్రీకాకుళం, జనవరి 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్

2 లో

## గంజాయికి 'నో' చెప్పి భవిష్యత్ సురక్షితం చేసుకోండి

**శ్రీకాకుళం, జనవరి 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** గంజాయి కేసుల్లో దొరికితే శిక్షలు కఠినంగా ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. చిన్న చిన్న సరదాలకు పిల్లల జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. 501



గ్రామాలు, సుమారు 1300 కిలోమీటర్ల మేర పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు అభ్యుదయ సైకిల్ యాత్ర జరిగిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభాన్ని హ్యాండిల్ చేయలేదని రామ్మోహన్ నాయుడుపై ఆరోపణలు వచ్చాయని ప్రస్తావించారు. కానీ వారం రోజుల్లో ఆయన పరిస్థితిని పరిష్కరించారని చెప్పుకొచ్చారు. ఆ వారం రోజులు ఆయన పడిన కష్టం తనకు తెలుసునని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు చేసిన కృషి అంతా ఇంతా కాదని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూల నపై మంత్రి నారా

2 లో

## అరకులోయలో దారుణం..

**విశాఖపట్నం జిల్లా: జనవరి 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అరకులోయ ఏరియా ఆసుపత్రిలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వాసుపత్రిలోని లేడీస్ బాత్‌రూమ్‌లో ఒక నవ జాతి శిశువు మృదేహం తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని మహిళ మృత శిశువుకు జన్మనిచ్చిందా లేదా ప్రసవం తర్వాత చనిపోయిందా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.



2 లో

# గంజాయికి 'నో' చెప్పి భవిష్యత్ సురక్షితం చేసుకోండి

లోకేశ్ కీలక ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. దాని కోసం ఈగల్ అని ఒక ప్రత్యేక డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేశామని వెల్లడించారు హోంమంత్రి అనిత. జీరో నుంచి మొదలు పెట్టి గంజాయి నిర్మూలన చేశామని తెలిపారు. ఇబ్బందిగా ఉంటుందని తెలిసినా చాలా విషయాల్లో పిల్లలకు డ్రగ్స్‌పై నో చెప్పడం రాదని అన్నారు. నో చెప్పడం మొదలు పెడితే మార్పు కనిపిస్తుందని చెప్పుకొచ్చారు. ఏపీలో అడుగడుగునా గంజాయి తనిఖీలు జరిగాయని తెలిపారు. తాము పని చేస్తే సరిపోదని.. పిల్లల్లో కూడా అవగాహన రావాలని అన్నారు. పిల్లలు వారి భవిష్యత్‌ని సన్మార్గంలో పెట్టుకోవాలని కోరారు. ఎవరి భవిష్యత్ వారి చేతుల్లోనే ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి.. ఏపీ క్యాపిటల్‌గా ఉండేది..

పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు.

గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

# అరకులోయలో దారుణం..

బాత్ రూమ్ క్లీన్ చేయడానికి వెళ్లిన కార్మికురాలు శిశువును చూసి కేకలు వేయడంతో విషయం బయటకు వచ్చింది. వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఆసుపత్రి ఎంట్రెన్స్, చుట్టుపక్కల ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు పరిశీస్తున్నారు పోలీసులు. శనివారం ఉదయం ఆసుపత్రికి వచ్చిన గర్భిణి ఎవరు? ఓపీ (ఔ్రా)రిజి(స్టార్ లో ఎవరు నమోదు చేసుకున్నారు అనే కోణంలో రికార్డులను తనిఖీ చేస్తున్నారు. సదరు గర్భిణి బాత్ రూమ్ కి వెళ్లి అక్కడే ప్రసవించినట్లు సమాచారం. శిశువు మరణించడంతో ఆందోళనకు గురై వదిలేసి పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అంధకారం

**క్రైమ్ కౌంటర్ న్యూస్,** విజయనగరం క్రైం, జనవరి 3యువత మాదక ద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎస్పీ దామోదర్ అన్నారు. అభ్యుదయం సైకిల్ యాత్రకు మద్దతుగా జిల్లా పోలీసు అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 3 కిలోమీటర్ల వాక్ థాన్ నిర్వహించారు. ర్యాలీ బాలాజీ జంక్షన్ నుంచి మూడు లాంతర్ల వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో ఐజీ గోపీనాథ్ జట్టి 5 జిల్లాలను కవర్ చేస్తూ అభ్యుదయం సైకిల్ యాత్రను నిర్వహించారన్నారు. ఆ బృహత్తర కార్యక్రమం ముగింపునకు చిహ్నంగా జిల్లాలో వీక్‌థాన్ నిర్వహించామన్నారు. చాలా మంది యువత తెలిసీతెలియని వయసులో డ్రగ్స్ వినియోగించి వాటికి బానిసలుగా మారుతూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ ప్రభావం వాటిని వినియోగించే వారి ఆరోగ్యంపైనే కాకుండా వారి కుటుంబ బంధాలు, అనుబంధాలపైనా చూపుతుందన్నారు. వృత్తి, చదువు, మానసిక స్థితిపైన ప్రభావం చూపుతుందన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా, రవాణాకు పాల్పడినా చట్టాన్ని ఉల్లంఘించినట్లే అన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ గోవిందరావు, సీఐలు ఏవీ లీలారావు, ఆర్‌వీఆర్‌కే చౌదరి, శ్రీనివాసరావు, సూరినాయుడు, లక్ష్మణరావు, నరసింహమూర్తి, ఆర్ఐ గోపాలనాయుడు, అధికారులు సిబ్బంది, యువత పాల్గొన్నారు.




# మంత్రి కీలక ప్రకటన

మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశకు చేరాయని చెప్పారు. 500 నివాస సముదాయాలను మినహా, మిగతా భవనాలు మార్చి ముగింపు వరకు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని భవనాలు పూర్తైన తర్వాత జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తామని.. వారు కేటాయిస్తారని మంత్రి తెలిపారు. అలాగే అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ వచ్చే బుధవారం (జనవరి 7) ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంకా 4.5 ఎకరాలు భూమి రావాల్సి ఉందని, ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి నిపులిమెల మాణిక్యం.** నిని పల్నాడు జిల్లా,దుర్గి మండలం లో క్ష్మ అభ్యుదయ వాది,సంఘసంస్కర్త, మనువాదాన్ని కాలదన్ని మహిళలకు అక్షర జ్ఞానాన్ని నేర్పిన మొట్టమొదటి భారత దేశ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను దుర్గిలో నిర్వహించడం జరిగినది.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే 3 జనవరి 1831వ సంవత్సరమున మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు.ఆమె 9వ యేటనే 12 ఏండ్ల మహాత్మ జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. నిరక్షరాస్యురాలైన సావిత్రిబాయి పూలేకు మొదటి గురువుగా విద్యాబుద్ధులు నేర్పింది మహాత్మ జ్యోతిరావు పూలే.ఆయనతో కలిసి బాలికల కోసం 52 పాఠశాలలను,మరియు సత్యశోధక సమాజ్,మహిళా సేవ మండల్ లను స్థాపించి,కుల,లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీర వనిత క్ష్మ చదువులకోసం వారి అభివృద్ధికి కృషి చేసి పోరాడిన ఆమె ఘన కీర్తిని మనందరం స్మరించుకోవడమే ఆమెకు మనము ఇస్తున్న నిజమైన నివాళి అని దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె మధుసూదన రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కాసుల లక్ష్మీనారాయణ,టిడిపి సీనియర్ నాయకులు సూరె వెంకటేశ్వర్లు,దుర్గి మండల పార్టీ సహాయ కార్యదర్శి చిట్టి ప్రోలు అమరేశ్వరరావు,షేక్ అమీర్ షా,చిదేళ్ల రత్తయ్య,కె. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ మండలం చాట్రగడ్డ పాడు గ్రామములోని బొగ్గులు బట్టీల దగ్గర ఎరికల యానాదులకు బీద వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ వాక్ ఫర్ జీసస్ మిని(స్టీ మరియు వైటీవీ తరపున స్పాన్సర్ చేసిన మాజీ సర్పంచ్ కుంపటి రత్తయ్య చిన్న కుమారుడైనటువంటి కుంపటి వినోద్ దయామని దుప్పట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచారు, ఈ కార్యక్రమానికి రాజశేఖర్, కిరణ్ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ ప్రార్థనలో పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు సంఘ కాపరైనటువంటి వాక్ ఫర్ జీసస్ మిని(స్ట్రీస్ వైటీవీ అధినేత కే సువర్ణ బాబు కుంపటి రత్తయ్య మాజీ సర్పంచి రాజశేఖర్ కిరణం వినోద్ కుటుంబాల గురించి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారి కుటుంబాన్ని దేవుడు ఆశీర్వదించు ఈ ఆశీర్వాద ఫలము కుంపటి విజయమ్మ ప్రార్థన పలమేనని కుటుంబం ఆసిరోదించబడిందని సంఘ కాపు అయినటువంటి సువర్ణ బాబు తెలియపరిచారు అనేకమంది పేదలకు సహాయం చేస్తున్న వారి కుటుంబాన్ని దేవుడు గొప్పగా ఆశీర్వదిస్తాడని తెలియపరుస్తూ వారు చేస్తున్న పనిలో దేవుడు ఆశీర్వదించాలని ప్రార్థన ద్వారా తెలియపరిచారు దేవునికి మహిమ కలుగును గాక ఆమెన్

# సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** సతీష్ నిపట్టణంలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతో మహిళలకు విముక్తి దీపం వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సామాజిక చరిత్రలో ఆమె చేసిన విప్లవాత్మక పోరాటాన్ని స్మరించుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యం అని ఎమ్మెల్యే తెలియజేశారు. విద్యపై ఆమె చేసిన పోరాటం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని కొండయ్య పేర్కొన్నారు. క్ష్మ అంటే ఓ నీడ కాదు ఓ సృష్టి కర్త అనే భావనను సావిత్రిబాయి పూలే తీసుకువచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, వైస్ చైర్మన్ సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

# పోతుగంటి నాగేశ్వరావునిని సావిత్రిబాయి పూలే కు నివాళులు



**క్రోసూరు క్రైమ్ కౌంటర్** క్రోసూర పెదకూరపాడు నియోజకవర్గ క్రోసూరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో శనివారం శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ గార్లపాటి దాసు పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు విద్యాలయం ప్రిన్సిపాల్ సిహెచ్ ఇందిరా ప్రియదర్శిని సావిత్రిబాయి పూలే చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా గార్లపాటి దాసు మాట్లాడుతూ ఆనాడు సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని రూపుమాపి బహుజన ఆడబిడ్డలకు విద్యను అందించిన సావిత్రిబాయి పూలే ఆమె పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలో జనవరి మూడవ తేదీఋ ఉమెన్స్ టీచర్స్ డే జరపాలని జీవో రిలీజ్ చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూటమిపాలకుల కూడా జనవరి 3వ తేదీని ఉమెన్స్ టీచర్స్ డే జరుపుటకు అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశం ఇవ్వాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన వారు టీచర్స్ మేరీ కుమారి. బి అనూష. శేషలత. శ్రీలక్ష్మి. సిహెచ్ అనూష. కే అనిత మొదలగు వారు.

# సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సామ్రాజ్యం



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ నినియోజకవర్గం** బిసివై పార్టీ సమన్వయకర్త సామ్రాజ్యం శనివారం విజయవాడలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమంలో ఆ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయనతోపాటు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సామ్రాజ్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులను సత్కరించటం సంతోషంగా ఉందని అన్నారు.

## వెల గల కుటుంబం వెలగలవారిది



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 3**నితూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లోని వెలగల వారి కుటుంబం పూర్వం నుండి సన్న చిన్నకారు రైతులకు సాయంగా, పేదవారికి అండగా నిలుస్తూ ఉండేది. ఆ కుటుంబం లోని స్వర్గీయ వెలగలసత్యనారాయణ రెడ్డి గ్రామ పెద్దగా గ్రామం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కులాలకు అతీతంగా అయన అందరి కోసం చూసేవారు. అయన కుమారులు శ్రీనివాస రెడ్డి, కృష్ణా రెడ్డి కూడా తండ్రి బాటలో నడుస్తూ అబదరికి తగిన సహకారం అందిస్తున్నారు. ఈ రోజు చిన్న కుమారుడు కృష్ణా రెడ్డి బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. అన్నదానం చెయ్యడానికి సందర్భం అవసరం లేదని, ఆకలితో ఉన్న వారు ఉంటే చాలని కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ సేవా కార్యక్రమం లలో ముఖ్యమైనది అన్నదానం అని ఈ అన్నదానం కి ఎప్పుడు అవసరం ఉన్నా తాను ఉన్నానని వెలగల కృష్ణా రెడ్డి హామీ ఇచ్చి తమకు అండగా నిలిచారని, ఎదుటి వారి ఆకలి తీర్చడానికి ఎంతో సహకారం అందిస్తున్న కృష్ణా రెడ్డి కి ఈ సందర్భంగా రామ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని వెలగల కృష్ణా రెడ్డి ని ఆశీర్వదించారు.

## పాపను తండ్రికి అప్పగించిన చీరాల పోలీసులు



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ నినిచీరాల:** పర్చూరు నియోజకవర్గం చిన్నగంజాం మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన పట్టాభి రాజేష్ కుమార్తె పట్టాభి సంయుక్త స్కూలుకి వెళ్లకుండా పారిపోయి ఎటు వెళ్లాలో తెలియని గందరగోళ స్థితిలో వేటపాలెం కు చెందిన కార్పెంటర్ ఎన్.భగవాన్ రెడ్డికి నిస్సహాయ స్థితిలో కనిపించింది. తప్పిపోయిన బాలికను ఇంటికి చేర్చడానికి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా బాలిక సరైన సమాధానాలు చెప్పకపోవడంతో చీరాల ఒకటవ పట్టణ పోలీసులకు అప్పగించడం జరిగింది. బాలిక తప్పిపోయిన విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాప తల్లిదండ్రులు సమాచారం తెలుసుకొని చీరాల వన్ టౌన్ సిఐ ఎస్ సుబ్బారావుని సంప్రదించగా విచారించిన అనంతరం పాప తండ్రిని గుర్తించి పట్టాభి సంయుక్తను అతనికి అప్పగించడం జరిగింది.

## పెదకూరపాడు హైస్కూల్లో సావిత్రిభాయి ఫూలే కు ఘన నివాళి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రముఖ మహిళా సంఘసంస్కర్త, మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పెదకూరపాడు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కేవీ, రమణ మాట్లాడుతూ మహిళా మహిళ ఉపాధ్యాయనీరాలకు ఆమె ఒక స్ఫూర్తి అని ఆమె నుంచి ఎన్నో నేర్చుకోవాలని అన్నారు. ఆమె జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుతారని తెలిపారు. ఆమె సాంఘిక దురాచారాలను అరికట్టారని గొప్ప మహిళా వీరవనితని స్ఫూర్తితో బాలబాలికలను ఉత్తమ విద్యార్థినిలుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రారంభం






**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ నినిపందిళ్ళపల్లి:** వేటపాలెం పందిళ్ళపల్లి పంచాయితీ కార్యాలయం నందు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.నినిగతంలో జగన్ ఫోటోతో జారీ చేసిన పాసుపుస్తకాల్లోని తప్పిదాలను సవరించి, ప్రభుత్వ రాజముద్రతోపాటు క్యూఆర్ కోడ్స్‌తో రూపొందించిన కొత్త పాసు పుస్తకాలను రైతులకు, భూయజమానులకు అందజేయడం జరిగింది.ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖ రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే నిర్వహించింది. జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌లతో కూడిన 21.86 లక్షల పాస్ పుస్తకాలను వెబ్ ల్యాండ్‌లోని వివరాలతో సహా ముద్రించడం జరిగింది. నికూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజల పాలిట మరణ శాసనంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నుంచి విముక్తి కలగించి, నేడు జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందజేసిన సీఎం చంద్రబాబు కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను..నినిఈ కార్యక్రమంలో~ావీజ చైర్మన్ కౌతరపు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాసిక వీరభద్రయ్య పందిళ్ళపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలచంద్ర వేటపాలెం మండల అధ్యక్షులు రామాంజనేయులు పందిళ్ళపల్లి పిఎసిఎస్ చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు ఆర్డీవో చంద్రశేఖర్ గారు వేటపాలెం ఎమ్మార్వో , లబ్ధిదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డిని కలసిన ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వాసు



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** శనివారం ఒంగోలు నగరానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డిని బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వాసి మల్ల వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధి, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గాల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని వాసి మల్ల వాసు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మిత్రుడు సజ్జ అజయ్ ని సన్మానించిన జొన్నలగడ్డ

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు న్యూస్ :** తాడేపల్లి ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ×రాష్ట్ర కమ్మ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన మిత్రుడు సజ్జ అజయ్ సన్మానించిన న్యాయవాది జొన్నలగడ్డ. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారానికి హాజరై అజయ్ ను దుశ్శాలతో సన్మానించి అభినందించిన న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్. ఆయన వెంట కారుమంచి గంగరాజు, శ్రీనివాసరావు తదితరులున్నారు.

## తెలుగు తల్లి విగ్రహం వద్ద షేక్ జలీల్ నిరసన




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ :**

**నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ పై అక్రమంగా పెట్టిన కేసులకు నిరసనగా 2026 మార్చి 5వ తేదీన భారత్ బంద్ కు పిలుపు....**

నవరంగ్ కాంగ్రెస్ పార్టీజాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ పై అక్రమంగా పెట్టిన కేసులకు నిరసనగాకేంద్రంలోని బిజెపి మినహా జాతీయ పార్టీలను కూడకట్టుకొని 2026 మార్చి 5వ తేదీన భారత్ బంద్ కు పిలుపు ఇవ్వటం జరిగింది. శనివారం నగరపాలంలోని తెలుగుతల్లి కి జలీల్ పూలమాలలు వేసిన అనంతరం జలీల్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ మినహాయించి మిగిలిన అన్ని జాతీయ పార్టీలతో కలిసి భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత స్వాతంత్రం కోసం మా ముత్తాతలు, తాతలు పోరాటాలు చేశారన్నారు. ఏ పార్టీ పోటీ చేయని విధంగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో 28 రా(ష్టాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పోటీ చేయటం జరిగిందని జలీల్ పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి హిందు మతోన్మాద ఆర్ఎస్ఎస్ విధానాలతో పాలన సాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పాలన కాకుండా రెడ్ బుక్ పాలనచేస్తున్నారని జలీల్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అండదండలతో చినకాకాని గ్రామానికి చెందిన భూములను వెంకటేశ్వరావు మరో ఐదుగురు రైతులు నాకు అమ్ముతానని ఒండు విడతలుగా కోటి 50 లక్షలు అడ్వాన్స్ కింద తీసుకున్నారని వారంతా రిజి(స్టేషన్‌రాకుండా నన్ను మోసం చేశారని జలీల్ ఆరోపించారు.వాస్తవానికి చిన్నకాకాని చెందిన భూములు ముక్తి మహమ్మద్ వారసులు, బంధువులు జిల్లా హైకోర్టులో వారికి అనుకూలంగాతీర్పు వచ్చిన అగ్రకుల దురంకారంతో ఆభూములను కబ్జా చేశారని, నన్ను బెదిరించారని జలీల్ ఆందోళన వ్యక్తం చేశారు. నాపై అక్రమంగా ఆరు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ ఇచ్చి 22 రోజులు పాటు జైల్లో చీకటి గదిలో గడిపానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను మోసం చేశారని ఆరోపిస్తూనాపైచినకాకాని రైతులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అక్రమంగా కేసులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కోరుతూ మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ల ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై పూర్తిగా విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను జలీల్ ప్రాధేయపడ్డారు. మార్చి 5వ తేదీన దేశవ్యాప్త బంద్ కు రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపార సంస్థలు, లారీ యజమానులు ప్రజలు సహకరించాలని షేక్ జలీల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్.. భార్య పుట్టింటికి వెళ్లిందని.. భర్త అలిగి ఏం చేశాడంటే..

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** నారాయణపేట జిల్లా, జనవరి 3 నారాయణపేట జిల్లాకేంద్రంలోని సఖి సెంటర్ సమీపంలో ఉన్న సెల్ టవర్‌ను ఓ వ్యక్తి ఇవాళ (శనివారం) ఎక్కాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అమరచింత మండలం చిన్న కడుమూరు గ్రామానికి చెందిన విష్ణు అనే వ్యక్తి, తన భార్య కోసం టవర్ ఎక్కాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

## విద్యార్థులకు గ్లాసులు, ప్లేట్లు అందజేత పాల్గొన్న తాడిశెట్టి, అన్నపు రెడ్డి





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం కాశిపాడు గ్రామంలో ఎంపీపీ ఎస్, హెచ్ డబ్ల్యు స్కూల్లో మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ మరియు 75 తాళ్లూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి 30 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్లాసులు ప్లేట్లు వాటర్ బాటిల్స్ శనివారం అందజేశారు. ఈ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాత కుమార్తె మోనిక అల్లుడు నవీన్ సహకారంతో ఈ వస్తువులు అందజేశారు . ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్ద మనసుతో చిన్న వయసులోనే సాటివారికి సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందనే ఆలోచనతో సహకారం అందించిన మోనిక నరేష్లను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తుందనీ అందరూ చదువుకోవాలని అన్నారు. తాళ్లూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో గొప్ప వ్యక్తులు మాత్రమే సమాజ శ్రేయస్సు మరియు దానగుణం కలిగి ఉంటారని తెలియజేశారు. విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుబ్బారావు ఉపాధ్యాయులు శివప్రసాద్, క్లస్టర్ టీచర్ వి శివ, అంగనవాడి టీచర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ సింగరకొండ లోని గురుకుల పాఠశాల నందు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గాలం ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బిజెపి నాయకులు శ్రీనివాసరావు మరియు కార్యకర్తలతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు గురుకుల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యతో మహిళలకు విముక్తి దీపం వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. విద్యపై ఆమె చేసిన పోరాటం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రభాకర్ తెలియజేశారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పించిన బహుజన సమాజ్ పార్టీ





క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ బాపట్ల: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి బాపట్ల పట్టణంలోని మహాత్ముల సెంటర్ నందు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమం నికి బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమోతు సామెల్ జాన్సన్ అధ్యక్షత వహించడం జరిగినది×.

బహుజన సమాజ్ పార్టీ జిల్లా సలహాదారుడు డాక్టర్ గడ్డం ఏలియా మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి×
20 ఏళ్ళ వయస్సులో జోతిరావు పూలే మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడయ్యాడు. ×అనంతరం ఒక మిత్రుని సహాయంతో పూనాలోని బుధవార పేట నివాసి భిడే గృహంలో బాలికా పాఠశాలను 1848 జనవరి 1న పూలే ప్రారంభించాడు. బాలికా విద్య కోసం భారతదేశంలోనే తొలిసారిగా స్థాపించిన పాఠశాల ఇది. ఈ పాఠశాలలో ముఖ్య ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి నియుక్తురాలైంది. ఆ విధంగా భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రకెక్కింది. ఈ పాఠశాల స్థాపించేందుకు నిర్వాహకులు ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో. అంతకు మించిన కష్టాలు ఈ పాఠశాలకు వెళ్ళి పాఠాలు బోధించేందుకు సావిత్రిబాయి ఎదుర్కోవలసి వచ్చింది. ఆమె పట్ల చాలామంది అసభ్యంగా మాట్లాడేవాడు. ఈ పాఠశాలను ఆపేందుకు బ్రాహ్మణ వాదులు ఎన్నో విధాల కుతంత్రాలు పన్నారు అని తెలియజేశారు.

బీసీ నాయకులు మోహన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ
బాలికల పాఠశాల కావడంతో, ఇందులో పని చేసేందుకు మగవారెవరూ ముందుకు రాలేదు. అసలు, ఈ పాఠశాలకు తమ అడపిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు నిరాకరించేవారు. ఆడపిల్లలు చదవడం రాయడం నేర్చుకోవడమంటే ‘చెడిపోవడానికి‘ తొలి మెట్టుగా వారు భావించారు. ఆడపిల్లలు చదువుకోవడం వలన ‘ధర్మభ్రష్టత‘ కలుగుతుందని వారు భావించారు. ఇటువంటి ప్రతికూల పరిస్థితులనెదుర్కొని సావిత్రిబాయి ముందుకు సాగింది. వీధిలో సావిత్రిని చూడగానే అందరూ హేళనగా నవ్వేవారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు,, బీసీ నాయకులు, తాతయ్య, చైతన్య, దర్శి సింగయ్య, దీూా నియోజవర్గ అధ్యక్షులు యోపూరి జోసెఫ్, బాపట్ల మండల అధ్యక్షులు, కోప్పూరి రాజారావు, మహిళా అధ్యక్షురాలు, పాలపర్తి సంతమ్మ తదితరులు పాల్గొన్నారు,

## నిత్యం ప్రజల్లోనే ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు గ్రామాల పర్యటన కార్యక్రమాన్ని అమరావతి మండలం ముత్తాయపాలెంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యల పై అర్జీలను స్వీకరించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. రెవెన్యూ సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలన్న ఎమ్మెల్యే. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే. ప్రజలు కూటమి ప్రభుత్వ పాలన పై సంతృప్తితో ఉన్నారన్న ఎమ్మెల్యే. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, ఎమ్మార్వో డేనియల్, ఎంపీడీవో పార్వతి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పల్నాడు డిస్టిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో. కృపామయ సువార్త మినిస్ట్రీస్ సంఘము తరపున. అల్లూరి సీతారామరాజు . యస్. టీ. కాలనీ( కొనంకి ) దైవజనులు బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఎ. పి. అధ్యక్షతలో జరిగిన. 2025.నూతన సంవత్సరపు ఆరాధన. దైవజనులు దేవుని వాక్యాన్ని అందించి. ఈ కార్యక్రమంలో సంఘములో అందరికీ నూతన వస్త్రులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. అండ్.పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. అండ్. కృపామయ సువార్త మినిస్ట్రీస్. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట మాట్లాడుతూ. ఈ నూతన సంవత్సరములో.ఎంతోమందికి. కొన్ని ప్రాంతాల్లో. సేవకులకు. సంఘములో పేదవారికి. వేదవ రాళ్లకు. అక్కడక్కడ. అనేకులకు సహాయం అందించడానికి. ఫెలోషిప్ తరపున మినిస్ట్రీస్ తరపున ఈ అవకాశము ప్రభు ఇచ్చినందుకు. సంతోషంగా ఉందని తెలియజేసి. ఈ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న దైవ సేవకులందరకు. సేవకురాళ్ల కు. మరియు సంఘాలకు క్రైస్తవ నాయకులకు పెద్దలకు. ప్రభుత్వాలకు. పాలకులకు. నాయకులకు. అధికారులకు. మీడియా మిత్రులకు. ప్రజలందరకు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజెసీ. అందరూ దేవుని ఆశీర్వాదాలతో కుటుంబాలు వర్ధిల్లాలని కోరుకున్నారు. మరియు. నాకు సహకరిస్తున్న. ఎ.పి.యు. పి. యఫ్. కమిటీకి. పి. డి. పి. యఫ్.కమిటీకి. మరియు కృపామయ సువార్త మినిస్ట్రీస్ సంఘం సహదాసులు.యల్. పాపారావు. ఆర్. భాను కిరణ్ నాయక్. సంఘం పెద్దలు. కొల్లి వెంకటేశ్వర్లు. దొంతుల.కృష్ణ. పొందుగుల లక్ష్మారెడ్డి. షేక్ ఖాసిం. గాలి వెంకటేశ్వర్లు. మరియు సంఘ పరిచారకులు. అభి శక్తు రాళ్లు.( క్రొత్త గణేశుని పాడు.) దొంతుల వెంకట్రావమ్మ. అల్లూరి సీతారామరాజు. యస్. టీ. కాలనీ (కోనంకి) బొజ్జా మరియమ్మ. (రుక్మిణీపురం ) నక్క పార్వతమ్మ. (సింగరాయపాలెం తండా) కస్తూరిబాయ్. పిడుగురాళ్ల. (డ్రైవర్స్ కాలనీ) బందల ఎర్రమ్మ. మరియు సంఘ యూత్. సండే స్కూల్ చిల్డ్రన్. కు. దైవజనులు. బిషప్:డా! జయప్రకాష్ గంజికుంట. దైవజనురాలు. విజయ సుశీల. అందరికీ కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి. న్యూ ఇయర్. కేక్ కట్ చేసి.అందరికీ ప్రత్యేక అభినందనలు. మరియు హృదయపూర్వకమైన వందనములు. తెలియపరచారు. దైవజనులు కుటుంబం తరపున దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## లిక్కర్ స్కామ్‌లో బెయిల్‌పై విడుదలైన చైతన్య బఘేల్

రాయపూర్: లిక్కర్ కుంభకోణంలో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత భూపేష్ బఘేల్ కుమారుడు చైతన్య బఘేల్ కు రాష్ట్ర హైకోర్టు బెయిలు మంజూరు చేయడంతో అయన శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కుంభకోణానికి సంబంధించిన రెండు కేసుల్లో చైతన్య బఘేల్‌కు హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , చత్తీస్‌గఢ్ అవినీతి నిరోధక శాఖ ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన కేసుల్లో చైతన్యకు హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ కేసులో ప్రమేయం ఉండి బెయిల్‌పై విడుదలైన ఇతర నిందితులైన అన్వర్ ఢెబార్, అనిల్ తుతేజ, అరివింద్ సింగ్, అరుణ్‌పతి త్రిపాఠి, త్రిలోక్ సింగ్ ధిల్లాన్‌నులు ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాలతో విడుదలయ్యారని హైకోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. వీరితో పోల్చుకుంటే చైతన్య ప్రమేయం చాలా తక్కువని తెలిపింది. క్రైమ్ ప్రొసీడింగ్స్‌కు అవసరమైన సరైన డాక్యుమెంట్లు, కమ్యూనికేషన్లు, ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్స్, బ్యాంకు అకౌంట్లు, ప్రాపర్టీలు వంటి ఆధారాలు లేవని ఈడీని తప్పుపట్టింది. సాక్ష్యాలు ఆధారంగా ఆరోపణలు ఉండాలని పేర్కొంది. సాదర స్వాగతం చైతన్య బెయిల్‌పై విడుదల కావడంతో భూపేష్ బఘేల్‌తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు జైలు బయట సాదర స్వాగతం పలికారు. చైతన్య తన తండ్రి పాదాలకు నమస్కరించి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ జెండా తీసుకుని ర్యాలీలో కార్యకర్తలకు అభివాదం చేస్తూ ఆయన ముందుకు కదిలారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com